ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 23.08.2024 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోది ఉక్రెయిన్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నరేంద్రమోదికి ఘన స్వాగతం లభించింది.
2. మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఈరోజు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.
3. కేంద్రం తెచ్చిన మూడు కొత్త నేర చట్టాలు వలసవాద చట్టాలను నిర్మూలించాయని ఉప రాష్ట్రపతి జగదీష్ ధన్కడ్ అన్నారు.
4. భారత్ – అమెరికాలు సహజ మిత్ర దేశాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

**REV. EVE. PM-UKRAINE VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోది ఉక్రెయిన్ లో పర్యటిస్తున్నారు. ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ ఉదయం ఆయన పోలాండ్ నుంచి రైల్లో ఉక్రెయిన్ రాజధాని కీవ్ కు చేరుకున్న సందర్భంగా ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ఆ దేశ అధ్యక్షునితో కలిసి ఉక్రెయిన్ చరిత్రకు సంబంధించిన జాతీయ మ్యూజియంలో అమరులైన పిల్లలు, అమర వీరుల స్మారక ప్రదర్శనను సందర్శించారు. రష్యా, అమెరికా యుద్ధంలో ప్రాణం కోల్పోయిన పిల్లల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్రదర్శనను చూసి ప్రధానమంత్రి చలించిపోయారు. వారి జ్ఞాపకార్థం ఒక బొమ్మను అక్కడ వదిలిపెట్టారు. మహాత్మాగాంధి విగ్రహం వద్ద నివాళులర్పించారు. మహాత్మాగాంధి చూపిన మార్గం ప్రస్తుత ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలు చూపుతోందని నరేంద్రమోది అన్నారు. 1992 లో ఇరు దేశాల మధ్య ప్రారంభమైన ద్వైపాక్షిక సంబంధాల తరువాత ఆ దేశంలో పర్యటిస్తున్న తొలి భారత ప్రధానమంత్రి నరేంద్రమోది అయ్యారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలతో పాటు, విస్తృత ద్వైపాక్షిక సంబంధాలకై నరేంద్రమోది, జెలన్స్కీలు చర్చలు జరుపుతారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం నేపథ్యంలో ఈ పర్యటన జరుగుతోంది.

ఎన్.ఎస్.డి.

**DHANKHAR - CRIMINAL JUSTICE SYSTEM**

మూడు కొత్త నేర చట్టాలు వలసవాద చట్టాలను నిర్మూలించాయని, దేశంలో నేర న్యాయ వ్యవస్థను బలోపేతం చేశాయని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. గుజరాత్ లోని గాంధీనగర్ లో ఈరోజు జాతీయ ఫొరెన్సిక్ సైన్స్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించిన ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ... సమకాలీన న్యాయ వ్యవస్థలో

ఫోరెన్సిక్ సైన్స్ కున్న ముఖ్య పాత్ర గురించి చెప్పారు. ఫోరెన్సిక్ సైన్స్ అనేది కేవలం ఒక సాంకేతిక రంగం కాదని, నేర న్యాయ వ్యవస్థకు మూల స్తంభమని చెప్పారు. మన దేశ నేర న్యాయ వ్యవస్థ భారత ప్రజాస్వామ్యాన్ని నిర్వచిస్తుందని, ఒక దేశంగా ప్రజాస్వామ్య వృద్ధిని చాటిచెబుతుందని తెలిపారు. కాగా, అంతకుముందు ఉపరాష్ట్రపతి విశ్వవిద్యాలయంలో ఒక మొక్క నాటారు. తరువాత ఉప రాష్ట్రపతి అహ్మదాబాద్ లో గుజరాత్ విశ్వవిద్యాలయం ధర్మదమ్మ అంతర్జాతీయ మహాసభలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ్ వ్రత్, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తదితరులు పాల్గొంటారు.

ఎన్.ఎస్.డి.

**EVE. RAJNATH-US VISIT**

భారత్ – అమెరికాలు సహజ మిత్ర దేశాలని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఇరు దేశాలు కలిసి ప్రపంచంలో శాంతి, సంపద, సుస్థిరతలను కాపాడగలవని అన్నారు. వాషింగ్టన్ డిసిలో ఈరోజు ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ… భారత్ – అమెరికాలు గట్టి భాగస్వాములు కానున్నాయని, ఇరు దేశాల మధ్య సహకారం పెరుగుతోందని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి అవకాశాల గురించి రాజ్ నాథ్ సింగ్ వివరిస్తూ, 2027 కల్లా భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందన్నారు. రక్షణ ఎగుమతుల గురించి మంత్రి చెబుతూ… ఈ ఎగుమతులు 21 వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయని చెప్పారు. రక్షణ శాఖ మంత్రి పర్యటన సందర్భంగా ఇరు దేశాలు సరఫరాల ఏర్పాటు భద్రతకు సంబంధించిన ఒక ఒప్పందంపై, అలాగే లైజనింగ్ అధికారుల బాధ్యతలకు సంబంధించిన ఒక అవగాహన పత్రంపై సంతకం చేశాయి. ఈ ఒప్పందాలపై సంతకాలు చేయడంతో భారత్ – అమెరికాలు జాతీయ రక్షణను ప్రోత్సహించే వస్తువులు, సేవలకు అత్యధిక మద్దతు ఇవ్వనున్నాయని రక్షణమంత్రి చెప్పారు.

ఎన్.ఎస్.డి.

**SHIVRAJ - KISAN SAMVAD**

రైతుల ఆదాయం రెట్టింపు చేసేందుకు పంట ఉత్పాదకత పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. పాట్నాలో ఈరోజు కిసాన్ సంవాద్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలు ఇవ్వడం, కనీస మద్దతు ధరతో రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందించడం ద్వారా రైతులకు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్రమోది తీసుకున్న కృతనిశ్చయాలను నెరవేర్చినట్టు చెప్పారు. వ్యవసాయంలో వాతావరణ మార్పు ప్రభావంపై చౌహాన్ మాట్లాడుతూ... అధిక పంట దిగుబడినిచ్చే విత్తనాలను, తక్కువ కాలంలో ఎక్కువ పంట నిచ్చే వంగడాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని వివరించారు. బీహార్ లో మొక్కజొన్న, తేయాకు, తేనె, కటార్ని వరి, తదితర పంటలు పండించి, వాటిని ఎగుమతి చేయడం ద్వారా మంచి లాభాలు పొందవచ్చునని కూడా వ్యవసాయ శాఖ మంత్రి రైతులకు తెలిపారు.

ఎన్.ఎస్.డి.

**SPACE DAY**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ – ఇస్రో – అంతరిక్ష రంగంలోనే కాకుండా దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో సైతం ముఖ్య భూమిక పోషించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవంలో ప్రసంగిస్తూ... ఆరోగ్యం, రవాణా, పర్యావరణం, ఇంధనం, భద్రత, ఐటి మొదలైన అనేక రంగాలు అంతరిక్ష పరిశోధన వల్ల లబ్ది పొందాయని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధన వల్ల మానవ సామర్థ్యాలు పెరగడంతో పాటు, ఇంతకుముందు ఊహామాత్రంగా వున్నవి వాస్తవ దాల్చాయని, విశ్వ రహస్యాలు ఆవిష్కృతమయ్యాయని ద్రౌపది ముర్ము వివరించారు. ఇస్రో చంద్రయాన్ యాత్ర ద్వారా

చంద్రునిపై పాదం మోపడం భారతీయులందరికీ గొప్ప గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాధ్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం దేశంలోని అన్నిచోట్ల జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుగుతున్నదని చెప్పారు. ఇస్రో రోబోటిక్స్ ఛాలెంజ్, భారతీయ అంతరిక్ష్ హ్యాక్ థాన్ విజేతలకు రాష్ట్రపతి బహుమతులు అందజేశారు.

NSD

## NATIONAL SPACE DAY CELEBRATION

జాతీయ అంతరిక్ష దినోత్సవం కేవలం భారత దేశం చంద్రమండలంపై శివశక్తి కేంద్రంలో విజయవంతంగా దిగిన సందర్భంగా జరుపుకునే దినోత్సవం మాత్రమే కాదని, భవిష్యత్ అంతరిక్ష యాత్రల గురించి ఆలోచించవలసిన రోజని ఇస్రో మాజీ ఛైర్మన్ ఎ.ఎస్.కిరణ్ కుమార్ అన్నారు. బెంగుళూరులో ఈరోజు ఆయన జవహర్ లాల్ నెహ్రూ ప్లానిటోరియంలో పిల్లల్ని ఉద్దేశించిన మాట్లాడుతూ... చంద్రయాన్ – 3 మిషన్ విజయవంతం కావడానికి చేసిన కృషికి అంతర్జాతీయంగా గుర్తింపు లభించిందని చెప్పారు. మీలోని శాస్త్రవేత్తను ఎప్పుడూ కూడా వదిలిపెట్టవద్దని పిల్లలకు ఆయన హితబోధ చేశారు.

ఎన్.ఎస్.డి.

## IRAN-US

అమెరికాతో ఉద్రిక్తత తగ్గించుకునేందుకు షరతులు వర్తిస్తాయని ఇరాన్ నూతన విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ చెప్పారు. నూతన విదేశాంగమంత్రిగా బాధ్యతలు చేపట్టాక మొదటిసారి జపాన్ మీడియాతో ఆయన మాట్లాడుతూ... ఇరాన్ అంతర్జాతీయ సంబంధాలను మామూలు స్థాయికి తెచ్చుకోవడానికి అమెరికా విధించిన ఆంక్షలను ఎత్తివేయవలసిన ప్రాముఖ్యత ఉన్నదని, పశ్చిమ దేశాలతో సంబంధాలను పునర్ నిర్మించుకోవలసిన అవసరం

ఎంతైనా ఉందని అన్నారు. వివిధ ప్రపంచ భాగస్వాములతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి ఇరాన్ లోని కొత్త ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అరాక్చీ తెలిపారు. అమెరికా – ఇరాన్ సంబంధాల గురించి ఆయన మాట్లాడుతూ... వాషింగ్టన్ తో ఉద్రిక్తతలు తగ్గించుకోవడానికి, 2015 నాటి అణు ఒప్పందాన్ని పునరుద్ధరించుకోవడానికి ఇరాన్ సిద్ధంగా ఉందని అన్నారు.

ఎన్.ఎస్.డి.

**LANKA ARMY - MITRA SHAKTI**

శ్రీలంకలో మధుర ఓయలోని సైనిక శిక్షణా పాఠశాలలో భారత్ – శ్రీలంక పదోవిడత సంయుక్త సైనిక విన్యాసాలను ఆదేశంలోని భారత హై కమిషనర్ సంతోష్ ఝా, శ్రీలంక రక్షణ శాఖ సహాయమంత్రి ప్రేమిత బండార తెన్నకున్ తిలకించారు. తరువాత సంతోష్ ఝా - మైత్రి శక్తి పేరుతో నిర్వహించిన ఈ విన్యాసాలలో పాల్గొన్న భారత సైనిక బృందంతో ముచ్చటించారు. 106 మంది సైనికులతో కలిగిన ఈ భారత కంటిన్జెంట్ కు రాజ్ పుటానా రైఫిల్స్ ప్రాతినిధ్యం వహిస్తోంది.

ఎన్.ఎస్.డి.

**EVE. CBI-R G KAR MEDICAL**

పశ్చిమ బెంగాల్ లో ఆర్.జి.కర్ ఆసుపత్రిలో అత్యాచారం, హత్య కేసులో అరెస్టయిన ఏకైక నిందితుడిని కోల్ కత్తాలోని సెల్డాకోర్టు 14 రోజుల కస్టడీకి పంపింది. అతన్ని ఈ రోజు కోర్టు ముందు హాజరు పర్చారు. అంతకుముందు న్యాయస్థానం అతన్ని 14 రోజుల పోలీస్ నిర్బంధానికి అప్పగించిన సంగతి తెల్సిందే. అనంతరం నిందితుడిని సిబిఐకి అప్పజెప్పారు.

ఎన్.ఎస్.డి.

**DOCTORS**

కోల్ కత్తాలోని ఆర్.జి.కర్ ఆసుపత్రి వైద్యురాలి పట్ల జరిగిన అమానుష చర్యకు నిరసనగా వైద్య సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు వివిధ రాష్ట్రాల్లో తగ్గినా, తెలంగాణాలో మాత్రం ఈరోజు పదో రోజున కూడా కొనసాగుతున్నాయి. తమకు భద్రతా, రక్షణ తగిన రీతిలో కల్పించే వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలంగాణ జూనియర్ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కొమ్ము రాహుల్ చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో తమ భద్రతకు, రక్షణకు చర్యలు తీసుకుంటామని వ్రాత పూర్వకంగా ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

PN

## BOTSWANA-DIAMOND

వాయువ్య BOTSWANA లో నిన్న కరోవే వజ్రాల గనిలో 2 వేల 492 క్యారెట్ల అతి పెద్ద వజ్రం దొరికినట్లు కెనెడాకు చెందిన గని కంపెనీ ఒకటి తెలిపింది. ఇది  ప్రపంచంలోనే అతి పెద్ద వజ్రమని BOTSWANA అధ్యక్షుడు మోక్ గ్వీసీ మిసిసి ప్రభుత్వం తెలిపింది. ఇటీవల కాలంలో కరోవే గనుల్లో బయటపడ్డ మూడవ అతి పెద్ద డైమండ్ ఇది. కాగా, 2019లో 1750 క్యారెట్ల వజ్రాన్ని కనుగొన్నారు.

ఎన్.ఎస్.డి.

**REV. EVE. PM-UKRAINE VISIT**

Prime Minister Narendra Modi reached Kyiv today on the second and final leg of his two nation tour to Poland and Ukraine. The Prime Minister arrived in Kyiv from Poland by train. Members of the Indian diaspora accorded a warm welcome to the Prime Minister on his arrival in Kyiv. Prime Minister Narendra Modi visited the multimedia Martyrologist exposition on children at the National Museum of History of Ukraine in Kyiv. He was accompanied by the President of Ukraine Volodymyr Zelenskyy. Both the leaders honoured the memory of children. Prime Minister Modi was deeply

touched by the poignant exposition set up in memory of children who have lost their lives in the conflict. He expressed his sorrow at the tragic loss of young lives and as a mark of respect placed a toy in their memory. Earlier, Prime Minister Narendra Modi paid homage to Mahatma Gandhi at his statue in Kyiv. He underscored the timeless relevance of Mahatma Gandhi's message of peace in building a harmonious society. He noted that the path shown by him offered solutions to present day global challenges.

This is the first visit by an Indian Prime Minister to Ukraine after the diplomatic relations between the two countries began in 1992. Mr Modi and Mr Zelenskyy will hold discussions on the entire gamut of bilateral relations, ranging from economic and business linkages, agriculture, infrastructure, health and education, pharmaceuticals, defense, culture, and people-to-people ties. This visit is taking place against the backdrop of the ongoing conflict in Ukraine, which will also form part of the discussions. India has consistently advocated for diplomacy and dialogue to reach a negotiated settlement. Mr Modi's landmark visit to Ukraine will help further consolidation and expansion of bilateral ties.

**IRAN-US**

In his first interview with foreign media since taking office, Iran's newly appointed Foreign Minister, Abbas Araqchi, outlined conditions for defusing tensions with the United States. Speaking to a Japanese News agency Araqchi emphasized the importance of lifting sanctions and rebuilding ties with Western countries as crucial steps toward normalizing Iran's international relations.

Araqchi stated that improving ties with various global partners is a key priority for the new Iranian government. He called for overcoming obstacles and unlocking new avenues for economic and trade cooperation, despite ongoing US sanctions.

Regarding US-Iran relations, Araqchi noted that Iran is open to managing tensions with Washington and reviving the 2015 nuclear deal. However, he stressed that this would only be possible if the US and European countries abandon their "hostile approach" toward Iran.

"In my foreign policy address to the Islamic Consultative Assembly, I highlighted the crucial objective of lifting sanctions, particularly unilateral ones, through earnest, focused, and time-bound negotiations while upholding the nation's fundamental principles," Araqchi explained.

The foreign minister outlined a strategy to boost Iran's international ties while navigating US sanctions. He emphasized the need to transcend obstacles hindering our mutual interests and prioritize our vital needs," suggesting that by comprehensively evaluating the current landscape, Iran can forge constructive partnerships to drive progress and prosperity.

As a crucial step toward lifting sanctions on Iran's economy and returning to normal trade relations within the international community, Araqchi stated that Iran's Foreign Ministry will seek to manage tensions with Washington and rebuild ties with European countries. However, this is contingent on these nations abandoning their 'hostile approach' while aiming to revive the 2015 nuclear deal and lift sanctions.

**BOTSWANA-DIAMOND**

A Canada based mining company unearthed a massive 2,492-carat stone at Karowe Diamond Mine in northeastern Botswana yesterday. Botswana President Mokgweetsi Masisi's government described the diamond as the second largest in the world.

This is the third very large diamond unearthed at the Karowe mine in recent years. The 1,758-carat stone unearthed in 2019 was previously the largest ever mined in Botswana.

**REV. EVE. CBI-R G KAR MEDICAL**

Sanjay Rai the only arrested person in the R G Kar rape and murder case was sent to 14 days jail custody today by the Sealdah court in Kolkata. He was produced today at the court. Earlier he was given 14 days police custody after the arrest by the Kolkata Police. Later he was handed over to the CBI.

In a related development, state Health Secretary Narayan Swarup Nigam urged the resident doctors to join the work. Mr. Nigam said that the new Medical Superintendent-cum-Vice Principal and the Principal of the Medical College have joined their duties. He also told that the Head of Chest Medicine and the assistant superintendent have been transferred.

**EVE. RAJNATH-US VISIT**

Defence Minister Rajnath Singh has said that India and the United States of America are natural allies and that together they can ensure peace, prosperity, and stability in the world. Addressing the Indian diaspora in Washington, DC, the Minister stressed that India and the US are destined to be strong partners, and this collaboration is growing. Highlighting growth prospects for the Indian economy, Mr. Singh said that the country will become the third-largest economy by 2027. Regarding defence exports, the Minister said that they have now reached 21 thousand crore rupees. During the visit, India and the US signed the Security of Supplies Arrangement (SOSA) document and a Memorandum of Agreement regarding the Assignment of Liaison Officers. With the signing of SOSA, India and the US agree to provide priority support for goods and services that promote national defense. The Arrangement will enable both countries to acquire the industrial resources they need from one another to resolve unanticipated supply chain disruptions and meet national security needs. SOSA is an important mechanism to strengthen interoperability with US defense trade partners. India is the eighteenth SOSA partner of the US.

Mr. Singh will also hold a bilateral meeting with his US counterpart and also meet with US National Security Advisor Jake Sullivan. The Defence Minister will chair a high-level roundtable meeting with the US defence industry on ongoing and future defence collaborations. The Defence Minister arrived in Washington yesterday evening on a

four-day visit to the United States.

**NATIONAL SPACE DAY CELEBRATION**

The Indian Space Research Organisation's former Chairman A S Kiran Kumar has said that National Space Day is not only a celebration of India's soft landing at the Shiv Shakti point on the lunar surface but also a day to ponder over our future space missions. Addressing children at the Jawaharlal Nehru Planetarium in Bengaluru today during the National Space Day celebration, he said that the significant effort that brought success to ISRO's Chandrayaan-3 mission has gained global recognition. Mr. Kumar called upon the younger generation to never let the scientist within them die and to pursue the quest for answers relentlessly. Like Sir C. V. Raman and Madame Curie, curiosity should drive us to find true answers.

**SHIVRAJ - KISAN SAMVAD**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan has said that government is committed to doubling the income of farmers and increasing crop productivity. Addressing the farmers in Patna during Kisan Samvad, Mr. Chouhan said, all resolutions of Prime Minister Narendra Modi regarding farmers, are being fulfilled by providing cheap loans through Kisan Credit Cards and ensuring a fair price for the produce with MSP. Expressing his concern over the adverse impact of climate change on agriculture, Mr. Chouhan said the government is promoting resilient seeds with high yield and short-duration varieties.

**(S/B- SHIVRAJ SINGH CHOUHAN IN GNR MAIL)**

Mr. Chouhan said there is huge potential in the state for the production of fox nut (makhana), maize, tea, honey, Katarni rice, and Magahi paan, and farmers can earn good revenue from their export.

**LANKA ARMY - MITRA SHAKTI**

High Commissioner of India to Sri Lanka Santosh Jha and Sri Lanka's State Minister of Defence Premitha Bandara Tennakoon, witnessed the final exercise at the 10th edition of India- Sri Lanka Joint Military Exercise MITRA SHAKTI at Army Training School, Maduru Oya, Sri Lanka. Thereafter Mr. Jha also interacted with the Indian contingent. The Indian contingent comprising of 106 personnel is being represented by a Battalion of Rajputana Rifles along with personnel from other arms and services. The Sri Lankan contingent is being represented by personnel from Gajaba Regiment of Sri Lankan Army.

The personnel from both sides engaged in multiple tactical drills in sub-conventional scenarios. The joint exercise enhances interoperability between the two forces as also further indurates already strong bonds. MITRA SHAKTI is an annual training event conducted alternatively in India and Sri Lanka, which was last held in

Pune in November 2023. The 14 day exercise, concludes on 25th of August.

**DHANKHAR - CRIMINAL JUSTICE SYSTEM**

Vice-President Jagdeep Dhankhar has said that the three new criminal laws have dismantled the colonial legacy and empowered the criminal justice system in the country. Addressing the students and faculty members of the National Forensic Science University in Gandhinagar today, the Vice President underscored the pivotal role of forensic science in the contemporary legal system. Mr. Dhankhar said forensic science is not merely a technical field but a cornerstone of the criminal justice system of the nation. Mr. Dhankhar said the criminal justice system of the country defines its democracy and its growth as a nation. The Vice President also highlighted the role of forensic science in delivering justice and strengthening the rule of law.

**(S/B - JAGDEEP DHANKHAR IN GNR MAIL)**

Earlier, the Vice President planted a tree at the University. Later, Mr. Dhankhar will attend the Dharma Dhamma International Conference at Gujarat University in Ahmedabad. Gujarat Governor Acharya Devvrat and Chief Minister Bhupendra Patel will also be present on the occasion.

**EVE. CBI-R G KAR MEDICAL**

In West Bengal, Sanjay Rai, the only arrested person in the R G Kar hospital rape and murder case was sent to 14 days jail custody today by the Sealdah court in Kolkata. He was produced today at the court. Earlier he was given 14 days police custody after the arrest by the Kolkata Police. Later he was handed over to the CBI.